## ఆశమ్మపై సస్పెన్షన్ ఎత్తివేత

ఎదులాపురం, నవంబర్ 4 : పద్మశాలీ సంఘం అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మపై బీఆర్‌ఎస్ పార్టీ విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న తెలిపారు. ఆమెను పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దీంతో పద్మశాలీ సంఘంలో కీలకంగా వ్యవహరిస్తున్న మంచికట్ల ఆశమ్మ తిరిగి పార్టీలోకి రానున్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల వినూత్న ప్రచారం



లక్కారంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఉట్నూర్ రూరల్, నవంబర్ 4: బీఆర్‌ఎస్ నాయకులు ఓటర్లను ఆకట్టుకునే విధంగా వ్యాపార సముదాయాల్లో భాగస్వాములవుతూ ప్రచారం నిర్వహించారు. శనివారం మండలంలోని గ్రామాల్లో కూరగాయలు, కిరాణ, లాండ్రీ షాపులతో పాటు ఇండ్లలో తాము చేస్తున్న పనులలో పాలు పంచుకుంటూ బీఆర్‌ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



హస్నాపూర్‌లో కారు గుర్తు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నాయకులు



పెర్కగూడలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న నాయకులు

## బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి



బతుకమ్మను ఎత్తుకున్న ఎమ్మెల్యే సతీమణి రమాదేవి

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 4: బతుకమ్మ సంబురాల్లో భాగంగా శనివారం రాత్రి ఎమ్మెల్యే సతీమణి రమాదేవి బతుకమ్మను ఎత్తుకొని వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఆదిలాబాద్‌లోని శాంతినగర్‌లోని తన నివాసంలో బతుకమ్మను పేర్చి కాలనీ వాసులతో కలిసి ఆడారు. అలాగే పట్టణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి.



ఎదులాపురం : రాంనగర్‌లో కూరగాయల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఆదిలాబాద్ రూరల్: మావలలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే ప్రజలకు లబ్ధి

- నియోజకవర్గంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

ఎదులాపురం, నవంబర్ 4 : బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే ప్రజలకు లబ్ధి చేకూరనుందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కేఆర్‌కే కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెబుతున్నవి బుటకపు హామీల అన్నారు. పది సంవత్సరాల్లో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసీఆర్‌దేన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దాసరి రమేశ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సలీంపాషా, వార్డు అధ్యక్షుడు దాసరి అశన్న, నాయకులు చోటు, అనంద్, పద్మ పాల్గొన్నారు.

### ఇంటింటికీ సంక్షేమ పథకాలు

ఎదులాపురం, నవంబర్ 4 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ లబ్ధి చేకురుతున్నాయని బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల ప్రజలు మరోసారి ఎమ్మెల్యేగా జోగు రామన్నను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సోమన్న, వార్డు అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, కార్యదర్శి ఇంతియాజ్, అశోక్, గంగన్న, పటాడే రాజు, ఖలీం, జాఫర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఎదులాపురం : కేఆర్‌కే కాలనీలో ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు

### ఆదరణ చూడలేక ఆరోపణలు

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 4: రోజు రోజుకు ఎమ్మెల్యే జోగు రామన్నకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక బీజేపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని జడ్పీటీసీ నల్ల వనితారాజేశ్వర్ అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మికులు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ గెలుపును ఆపలేరని స్పష్టం చేశారు. మావలలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి వారు ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలి



సుంగపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నార్నూర్, నవంబర్ 4 : ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ మడావి కైలేశ్వరీసాగర్ కోరారు. శనివారం మండలంలోని బాబేఝరి గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన గూడెల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. పార్టీ మ్యానిఫెస్టో గురించి వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

నార్నూర్, నవంబర్ 4 : మండలంలోని చోర్‌గావ్(మధురతండా), చోర్‌గావ్ (గోండుగూడ), చోర్‌గావ్‌తండా, సుంగపూర్ తండా, సుంగపూర్ కొలాంగూడ, చిత్తగూడ, బాబేఝరి, మాంజ్రి, దాన్నుగూడ గ్రామాల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి మద్దతుగా పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పూర్(యూ) జడ్పీటీసీ కోవ అరుణ మాట్లాడుతూ కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాంజ్రలో మాట్లాడుతున్న సిర్పూర్(యూ) జడ్పీటీసీ కోవ అరుణ

## అధిక సాంద్రతలో పత్తి సాగుపై అవగాహన



పంటను పరిశీలిస్తున్న కోఆర్డినేటర్, రైతులు

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 4 : జైనథ్ మండలంలోని పార్డి(బీ) గ్రామంలో ఆదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కేంద్రియ పత్తి పరిశోధనా సంస్థ వారి ఆర్థిక సహాయంతో అధిక సాంద్రతలో పత్తి సాగుపై అవగాహన కార్యక్రమం, క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే ప్రోగాం కోఆర్డినేటర్ డాక్టర్ వై ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ యాంత్రీకరణలో భాగంగా కూలీల కొరతను నివారించడానికి, గులాబీ పురుగును అరికట్టడానికి పత్తిలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ పద్ధతిలో వేసిన పత్తిని తొందరగా తీసివేయడం వలన పంట మార్పిడి చేసుకోవచ్చన్నారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ పత్తిలో చీడపీడల యాజమాన్యం గురించి వివరించారు. అనంతరం మధుకర్ సాగు చేసిన అధిక సాంద్రతలో పత్తి చేనును రైతులు సందర్శించి వచ్చే సంవత్సరం వారు కూడా అవలంబిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈవో ఆనంద్, నూజీవీడు కంపెనీ ప్రతినిధి ఆనిరుద్ రెడ్డి, కేవీకే యంగ్ ప్రొఫెషనల్ దిలీప్, సాయికిరణ్, మల్లేశ్, అభ్యుదయ రైతు మధుకర్, సుభాష్, గణేశ్ పాల్గొన్నారు.

### పరామర్శ

తాంసి, నవంబర్ 4: హస్నాపూర్ గ్రామానికి చెందిన గాలిపెల్లి గంగమ్మ ఇల్లు రెండు రోజుల క్రితం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సోదరుడు జాదవ్ ధనరాజ్ శనివారం ఆమెను పరామర్శించి నిత్యావసర సరుకులు నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేసి ఉదారత చాటుకున్నాడు.